కెరియర్‌లో స్థిరపడటానికి చిన్న నైపుణ్యాలూ దారిచూపుతాయి. చిన్న వయసులోనే ఎందులోనైనా ప్రావీణ్యం పొంది, రాణించాలనుకునేవారు ఒకేషనల్ కోర్సుల్లో చేరడానికి ప్రాధాన్యం ఇవ్వవచ్చు. 'పనిచేయడం ద్వారా నేర్చుకోవటం' వీటి ప్రత్యేకత! అందువల్ల కోర్సు పూర్తయిన వెంటనే ప్రత్యేక శిక్షణ అవసరం లేకుండా నేరుగా బాధ్యతలు నిర్వర్తించవచ్చు. ఒకేషనల్ విద్య అనంతరం డిప్లొమా, ఇంజినీరింగ్ కోర్సుల్లో చేరవచ్చు లేదా అందులోనే ఉన్నత విద్య బి.వోక్., ఎం.వోక్. చదువుకోవచ్చు.

త్వరగా స్థిరపడాలంటే మార్గం ఇదిగో!

అదనపు శిక్షణ అవసరం లేని ఒకేషనల్ కోర్సులు

తక్కువ వ్యవధిలో ఉపాధిని ఆశించేవారు ఒకేషనల్ బాట పట్టవచ్చు. చదువు పూర్తయిన వెంటనే నిలదొక్కుకునేలా ఈ కోర్సులు రూపొందించారు. కోరుకున్న విభాగంలో ప్రత్యేక ప్రావీణ్యం పొందవచ్చు. వివిధ రంగాల అవసరాలను తీర్చి, నైపుణ్యం ఉన్న మానవ వనరుల కొరతను అధిగమించడానికి ఒకేషనల్ చదువులకు మెరుగులద్దారు. ఈ కోర్సుల్లో సుమారు 40 శాతం థియరీ, 60 శాతం ప్రాక్టికల్ ద్వారా నేర్చుకుంటారు. తెలుసుకోవడం కంటే పని చేయడం ద్వారా నేర్చుకోవడం, అనువర్తనం (అప్లికేషన్)కు ప్రాధాన్యం ఎక్కువ. అందువల్ల విద్యార్థులు కోరుకున్న రంగానికి చెందిన కోర్సులను ఇంటర్మీడియట్ ఒకేషనల్ విధానంలో చదువుకోవచ్చు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ రెండేళ్ల వ్యవధితో పలు విభాగాల్లో 20కు పైగా ఒకేషనల్ కోర్సులు అందిస్తున్నారు. ఆసక్తి, నైపుణ్యాలను అనుసరించి వీటిలో దేన్నైనా ఎంచుకోవచ్చు. కోర్సులో ఉన్నప్పుడే సంబంధిత పరిశ్రమలో ఇంటర్న్‌షిప్ పూర్తయ్యేలా చూస్తారు. దీంతో ఎలాంటి అదనపు శిక్షణ లేకుండా ఉద్యోగానికి సిద్ధం కావచ్చు. పదో తరగతి మార్కులు/ గ్రేడ్ పాయింట్లతో ప్రవేశం లభిస్తుంది.

ఇవీ కోర్సులు

అగ్రికల్చరల్: క్రాప్ ప్రొడక్షన్, లైవ్ స్టాక్ మేనేజ్‌మెంట్ అండ్ డైరీ టెక్నాలజీ, ఫిషరీస్, సెరికల్చర్.

బిజినెస్ అండ్ కామర్స్: అకౌంటింగ్ అండ్ ట్యాక్సేషన్, ఆఫీస్ అసిస్టెంట్‌షిప్, ఇన్సూరెన్స్ అండ్ మార్కెటింగ్, రిటైల్ మేనేజ్‌మెంట్.

ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ: ఆటోమొబైల్ ఇంజినీరింగ్ టెక్నీషియన్, కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ టెక్నీషియన్, ఎలక్ట్రికల్ టెక్నాలజీ.

హోమ్ సైన్స్: మెకానికల్ టెక్నాలజీ, కమర్షియల్ గార్మెంట్స్ టెక్నాలజీ, ప్రీస్కూల్ టీచర్ ట్రైనింగ్, టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, ఫిజియోథెరపీ, మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్, ఫార్మా టెక్నాలజీ.

ఓపెన్ స్కూలింగ్‌తో...

కాలేజీకి వెళ్లి ఒకేషనల్ కోర్సులు చదవడం వీలుకానివారు కేంద్ర మానవ వనరుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన స్వయంప్రతిపత్తి సంస్థ.. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ అందించే ఒకేషనల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాముల్లో చేరవచ్చు. పదో తరగతి విద్యార్హతతో ఇక్కడ పలు ఒకేషనల్ కోర్సులు ఉన్నాయి. వీటిని సీనియర్ సెకెండరీ, డిప్లొమా, సర్టిఫికెట్ స్థాయిలో వివిధ విభాగాల్లో అందిస్తున్నారు.

సీనియర్ సెకెండరీ స్థాయిలో: ఆయుర్వేద అండ్ యోగా: ఆయుర్వేద అసిస్టెంట్, పంచకర్మ అసిస్టెంట్, యోగా అసిస్టెంట్; ఐటీ అండ్ ఐటీఈఎస్: వెబ్ డెవలప్‌మెంట్, కంప్యూటర్ హార్డ్‌వేర్ అసెంబ్లీ అండ్ మెయింటెనెన్స్, సీఆర్ఎం డొమెస్టిక్ వాయిస్; ప్లాంట్ ప్రొటెక్షన్, సాయిల్ అండ్ ఫెర్టిలైజర్స్ మేనేజ్‌మెంట్ కోర్సులు ఉన్నాయి.

సర్టిఫికెట్ లేదా డిప్లొమాలో: సెక్రటేరియల్ ప్రాక్టీస్, టైప్ రైటింగ్, స్టెనోగ్రఫీ, డెస్క్‌టాప్ పబ్లిషింగ్, వెబ్ డిజైనింగ్ అండ్ డెవలప్‌మెంట్, డేటా ఎంట్రీ ఆపరేషన్స్, ఐటీ ఎసెన్షియల్స్ పీసీ హార్డ్‌వేర్ అండ్ సాఫ్ట్‌వేర్, వెబ్ డెవలప్‌మెంట్, సీఆర్ఎం డొమెస్టిక్ వాయిస్, కంప్యూటర్ హార్డ్‌వేర్ అసెంబ్లీ అండ్ మెయింటెనెన్స్, కంప్యూటర్ అప్లికేషన్స్, హౌస్ వైరింగ్ అండ్ ఎలక్ట్రికల్ అప్లయన్స్ రిపేరింగ్, మోటార్ అండ్ ట్రాన్స్‌ఫార్మర్ రివైండింగ్, టీవీ రిపేరింగ్, కన్‌స్ట్రక్షన్ సూపర్ విజన్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్, రేడియో అండ్ టీవీ టెక్నీషియన్, ఫుట్‌వేర్ డిజైన్ అండ్ ప్రొడక్షన్, ఫర్నిచర్ అండ్ క్యాబినెట్ మేకింగ్, ఎలక్ట్రోప్లేటింగ్, కేర్ ఎల్డర్లీ, కమ్యూనిటీ హెల్త్, హోమియోపతిక్ డిస్పెన్సింగ్, హౌస్ కీపింగ్, క్యాటరింగ్ మేనేజ్‌మెంట్, ఫుడ్ ప్రాసెసింగ్, హోటల్ ఫ్రంట్ ఆఫీస్ ఆపరేషన్స్, ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్స్ ప్రిజర్వేషన్, ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్, టాయ్ మేకింగ్ అండ్ జాయ్‌ఫుల్ లెర్నింగ్, లైబ్రరీ సైన్స్, ఫుడ్ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్, ఫుడ్ అండ్ బేవరేజ్ ఆపరేషన్స్, హౌస్ కీపింగ్ అండ్ మెయింటెనెన్స్, ఫ్రంట్ ఆఫీస్ ఆపరేషన్స్, బ్యాకరీ అండ్ కన్ఫెక్షనరీ... తదితర కోర్సులు ఉన్నాయి.

ఉన్నత విద్య

ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సులు పూర్తిచేసుకున్నవారు డిగ్రీ కళాశాలలు అందిస్తోన్న బ్యాచిలర్ ఆఫ్ ఒకేషనల్ స్టడీస్ (బీఓక్) కోర్సుల్లో చేరిపోవచ్చు. ఈ విభాగంలో ఉన్నత చదువులకు మాస్టర్ ఆఫ్ ఒకేషనల్ (ఎంఓక్) కోర్సులూ ఉన్నాయి. విదేశాల మాదిరి ఇప్పుడిప్పుడే మన దేశంలోనూ ఒకేషనల్ చదువులకు ప్రాధాన్యం పెరుగుతోంది. వీటిలో చేరుతోన్న విద్యార్థుల సంఖ్యలోనూ వృద్ధి కనిపిస్తోంది. డిగ్రీ స్థాయిలో ఒకేషనల్ వద్దనుకుంటే బ్రిడ్జ్ కోర్సులు పూర్తిచేసుకుని డిప్లొమా, అగ్రికల్చర్, బీఎస్సీ తదితర విభాగాల్లోకి వెళ్లిపోవచ్చు. పాలిటెక్నిక్‌లో అయితే నేరుగా ద్వితీయ సంవత్సరం కోర్సులో చేరిపోవచ్చు.

జాతీయ స్థాయిలో...

నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ అంత్రప్రెన్యూర్‌షిప్ ఒకేషనల్ విద్యకు దిక్సూచిలా వ్యవహరిస్తోంది. యూజీసీతో కలిసి ఎన్ఎస్‌డీసీ దేశవ్యాప్తంగా కమ్యూనిటీ కాలేజీలు, డిగ్రీ కళాశాలల్లో ఒకేషనల్ కోర్సులు స్కిల్ బేస్డ్ విధానంలో అందిస్తోంది. కమ్యూనిటీ కళాశాలల్లో సర్టిఫికెట్, డిప్లొమా, అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులు ఉంటాయి. ఇందులో భాగంగా 6 నెలల సర్టిఫికెట్ కోర్సు పూర్తిచేసుకుంటే నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్‌వర్క్ లెవెల్ 4 స్థాయి సొంతమవుతుంది. ఏడాది వ్యవధి ఉండే డిప్లొమా కోర్సులు పూర్తిచేసుకున్నవారికి లెవెల్ 5, రెండేళ్ల అడ్వాన్స్‌డ్ డిప్లొమాతో లెవెల్ 6, మూడేళ్ల బ్యాచిలర్ ఆఫ్ ఒకేషనల్ పూర్తిచేసుకుంటే లెవెల్ 7 స్థాయికి చేరుకుంటారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలలన్నీ దాదాపు ఏదో ఒక ఒకేషనల్ కోర్సును అందిస్తున్నాయి.

యూజీలో...

మూడేళ్ల ఒకేషనల్ కోర్సుల్లో భాగంగా విద్యార్థులు ఆసక్తిని బట్టి .బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, బయో మెడికల్ సైన్సెస్, ఇండస్ట్రియల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, రిటైల్ అండ్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్, రిటైల్ మేనేజ్‌మెంట్, రిటైల్ మేనేజ్‌మెంట్ అండ్ ఐటీ, టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్, ఫ్యాషన్ డిజైనింగ్ అండ్ ఈవెంట్ మేనేజ్‌మెంట్, మోడర్న్ ఆఫీస్ మేనేజ్‌మెంట్, ఫుడ్ ప్రాసెసింగ్ అండ్ మేనేజ్‌మెంట్, మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ప్రింటింగ్ టెక్నాలజీ, బిజినెస్ ప్రాసెస్ అండ్ డేటా అనాలిసిస్.. తదితర కోర్సులు ఎంచుకోవచ్చు. డిగ్రీ కళాశాలల పరిధిలోని పరిశ్రమలు, స్థానిక అవసరాలు దృష్టిలో పెట్టుకుని ప్రాంతాల వారీ అవసరమైన కోర్సులు అందిస్తున్నారు. అందువల్ల చదువు పూర్తయిన వెంటనే వాటిలో ఉపాధి దక్కుతుంది. ఉన్నత విద్యను ఆశించేవారు యూజీలోని అంశాలనే పీజీ స్థాయిలో మరింత విస్తృతంగా చదువుకోవచ్చు.

నోటిఫికేషన్స్

ప్రవేశాలు

నల్సార్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ

హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా 2023-24 విద్యా సంవత్సరానికి పీహెచ్‌డీలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
విభాగాలు: లా, సోషల్ సైన్సెస్, మేనేజ్‌మెంట్
సీట్ల సంఖ్య: 15.
అర్హత: 55% మార్కులతో సంబంధిత విభాగంలో పీజీ లేదా కంపెనీ సెక్రటరీ ఎగ్జామ్/ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఫైనల్ ఎగ్జామ్ ఉత్తీర్ణత.
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.2,000 (ఎస్సీ/ ఎస్టీలకు రూ.1,000).
ఎంపిక: ప్రవేశ పరీక్ష ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 07-07-2023.
ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష తేదీ: 15-07-2023.
వెబ్‌సైట్: https://www.nalsar.ac.in/

ఎయిమ్స్ రిషికేశ్‌లో...

ఉత్తరాఖండ్ రాష్ట్రం రిషికేశ్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ జులై 2023 సెషన్‌కు సంబంధించి పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: బయోకెమిస్ట్రీ, కమ్యూనిటీ అండ్ ఫ్యామిలీ మెడిసిన్, కార్డియోథొరాసిక్ అండ్ వాస్కులర్ సర్జరీ, జనరల్ మెడిసిన్, మెడికల్ ఆంకాలజీ/ హెమటాలజీ, మైక్రోబయాలజీ, పాథాలజీ, టెలిమెడిసిన్, పీడియాట్రిక్స్, పల్మనరీ మెడిసిన్.
అర్హత: ఎంబీబీఎస్, బీడీఎస్, సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు రుసుము: రూ.2000; ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.1600; దివ్యాంగులకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 26-06-2023.
రాత పరీక్ష తేదీ (స్టేజ్-1): 13-07-2023.
వెబ్‌సైట్: https://aiimsrishikesh.edu.in/

ఎయిమ్స్ రిషికేశ్‌లో ఎమ్మెస్సీ మెడికల్ కోర్సు

ఉత్తరాఖండ్ రాష్ట్రం రిషికేశ్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆగస్టు 2023 సెషన్‌కు సంబంధించి ఎమ్మెస్సీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
1. మెడికల్ ఎమ్మెస్సీ: మూడేళ్లు
2. ఎమ్మెస్సీ పెర్ఫ్యూజన్ టెక్నాలజీ: రెండేళ్లు
విభాగాలు, సీట్ల వివరాలు:
1. మెడికల్ బయోకెమిస్ట్రీ: 07 సీట్లు
2. మెడికల్ ఫిజియాలజీ: 02 సీట్లు
3. మెడికల్ ఫార్మకాలజీ: 02 సీట్లు
4. పెర్ఫ్యూజన్ టెక్నాలజీ: 02 సీట్లు
అర్హత: ఎంబీబీఎస్, బీడీఎస్, బీవీఎస్సీ, బీఫార్మసీ, బీపీటీ, బీఎస్సీ.
ఎంపిక: ప్రవేశ పరీక్ష ఆధారంగా.
దరఖాస్తు రుసుము: జనరల్/ ఓబీసీ కేటగిరీలకు రూ.1500; ఎస్సీ/ ఎస్టీ/ ఈడబ్ల్యూఎస్ కేటగిరీలకు రూ.1200; పీడబ్ల్యూడీలకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
దరఖాస్తుకు చివరి తేదీ: 30.06.2023.
అడ్మిట్ కార్డ్ జారీ: 14.07.2023.
రాత పరీక్ష తేదీ: 18.07.2023.
వెబ్‌సైట్: https://aiimsrishikesh.edu.in/a1_1/

ఉద్యోగాలు

ఐఐఎస్ఈఆర్ తిరుపతిలో టీచింగ్ పోస్టులు

తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (ఐఐఎస్ఈఆర్) ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
1. ప్రొఫెసర్: 07 పోస్టులు
2. అసిస్టెంట్ ప్రొఫెసర్: 25 పోస్టులు
విభాగాలు: బయాలజీ, కెమిస్ట్రీ, ఎర్త్ అండ్ క్లైమేట్ సైన్స్, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్.
అర్హత: సంబంధిత విభాగంలో పీజీ, పీహెచ్‌డీ + పని అనుభవం.
ప్రారంభ వేతనం: ప్రొఫెసర్‌కు రూ.1,59,100; అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు రూ.1,01,500.
ఎంపిక: ఇంటర్వ్యూ/ ప్రజెంటేషన్ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 12-07-2023.
వెబ్‌సైట్: https://www.iisertirupati.ac.in/

వాక్ ఇన్స్

సీఆర్‌పీఎఫ్‌లో స్పెషలిస్ట్ మెడికల్ ఆఫీసర్ పోస్టులు

సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన సీఆర్‌పీఎఫ్ ఆస్పత్రుల్లో 18 స్పెషలిస్ట్ మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: అనస్థీషియా, సర్జరీ, రేడియాలజీ, ఆప్తాల్మాలజీ, మెడిసిన్, ఒ&జి.
అర్హత: సంబంధిత స్పెషాలిటీలో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ/ డిప్లొమా.
వయసు: 70 సంవత్సరాలు మించకూడదు.
పారితోషికం: రూ.85,000.
ఇంటర్వ్యూ తేదీ: 10/07/2023.
వేదిక: అజ్‌మేర్, భువనేశ్వర్, రాంపూర్, నీముచ్, రాంచీ, బిలాస్‌పూర్, జగదల్‌పూర్, పల్లిపురం, గువాహటి, సిల్చార్, ఇంఫాల్‌లోని సీఆర్‌పీఎఫ్ కాంపోజిట్ హాస్పిటళ్లలో.
వెబ్‌సైట్: https://rect.crpf.gov.in/

చదువు
కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలు ఉన్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.
మా చిరునామా:
చదువు, ఈనాడు కార్యాలయం,
అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం,
రామోజీ ఫిల్మ్‌సిటీ - 501 512 edc@eenadu.in

తాజా ఇంటర్న్‌షిప్‌లు

హైదరాబాద్‌లో

సోషల్ మీడియా మార్కెటింగ్

సంస్థ: జీ ఎంటర్‌టైన్‌మెంట్
స్టైపెండ్: నెలకు రూ.18,000
దరఖాస్తు గడువు: జూన్ 29
అర్హతలు: కంటెంట్ రైటింగ్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/2b1f9b

కంటెంట్ రైటింగ్

సంస్థ: తమడా మీడియా స్టైపెండ్: నెలకు రూ.5,000 దరఖాస్తు గడువు: జూన్ 29
అర్హతలు: కంటెంట్ రైటింగ్, షెల్ స్క్రిప్టింగ్ నైపుణ్యాలు ☛ internshala.com/i/abb40e

డిజిటల్ మార్కెటింగ్

సంస్థ: డోనట్ డిలైట్స్
స్టైపెండ్: నెలకు రూ.8,000-12,000
దరఖాస్తు గడువు: జూన్ 28
అర్హతలు: డిజిటల్, ఇన్‌స్టాగ్రామ్ మార్కెటింగ్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/3c8ea7

జనరల్ మేనేజ్‌మెంట్

సంస్థ: డక్కన్ టెరైన్ అండ్ కంపెనీ
స్టైపెండ్: నెలకు రూ.7,000
దరఖాస్తు గడువు: జూన్ 28
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, మైక్రోసాఫ్ట్ ప్రాజెక్ట్, ఎంఎస్-ఎక్సెల్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు
☛ internshala.com/i/a1b47e

విజయవాడ, విశాఖపట్నంలలో

ఫీల్డ్ రిక్రూట్‌మెంట్

సంస్థ: అర్బన్ కంపెనీ
స్టైపెండ్: నెలకు రూ.20,000
దరఖాస్తు గడువు: జూన్ 28
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఎంఎస్-ఎక్సెల్, ఆపరేషన్స్, సేల్స్ అండ్ మార్కెటింగ్
☛ internshala.com/i/0c5a9b

విజయవాడలో

సోషల్ వర్క్

సంస్థ: స్వేచ్ఛ ఏపీ
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: జూన్ 27
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, ఎంఎస్-ఆఫీస్, టీచింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/a00591

బీకాం చేశాక..?

బీకాం (జనరల్) పూర్తిచేశాను. ఈ డిగ్రీతో ఉండే ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు ఏమిటి? - వి.సాయికృష్ణ

■ ఇటీవలి కాలంలో చాలామంది విద్యార్థులు ఇంటర్ తరువాత బీకాం డిగ్రీపై ఆసక్తి చూపుతున్నారు. దానికి ముఖ్య కారణం- కామర్స్ చదివినవారికి పెరుగుతున్న ఉద్యోగావకాశాలే! ముందుగా ఉన్నత విద్యావకాశాల విషయానికొస్తే, బీకాం చదివినవారు ఎంకాం, ఎంబీఏ, మాస్టర్ ఆఫ్ ఫైనాన్షియల్ అకౌంటింగ్, చార్టర్డ్ అకౌంటెంట్, కంపెనీ సెక్రటరీ, సర్టిఫైడ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్, మాస్టర్స్ ఇన్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, మాస్టర్స్ ఇన్ రిస్క్ మేనేజ్‌మెంట్, మాస్టర్స్ ఇన్ ఇంటర్నేషనల్ బిజినెస్, మాస్టర్స్ ఇన్ బ్యాంకింగ్ స్టడీస్, మాస్టర్స్ ఇన్ ఇన్సూరెన్స్ స్టడీస్, మాస్టర్స్ ఇన్ మార్కెటింగ్ మేనేజ్‌మెంట్, మాస్టర్స్ ఇన్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, మాస్టర్స్ ఇన్ మేనేజ్‌మెంట్ స్టడీస్ లాంటి చాలా ప్రోగ్రామ్‌లు చేసే అవకాశం ఉంది. వీటితో పాటు లా, పబ్లిక్ పాలసీ, టూరిజం, రిటైలింగ్, సప్లై చైన్ మేనేజ్‌మెంట్, జర్నలిజం, సైకాలజీ, ఫైనాన్షియల్ ఎకనామిక్స్, ఇంగ్లిష్/తెలుగు లిటరేచర్, బిజినెస్ అనలిటిక్స్, ఎడ్యుకేషన్ లాంటి సబ్జెక్టుల్లో డిగ్రీ/ పీజీ కూడా చేయవచ్చు.

బీకాం చదివినవారు అకౌంటెంట్, ట్యాక్స్ కన్సల్టెంట్, అకౌంట్స్ అనలిస్ట్, బిజినెస్ అనలిస్ట్, రిస్క్ మేనేజర్ లాంటి చాలా ఉద్యోగాలకు అర్హులవుతారు. ప్రభుత్వ/ ప్రైవేటు బ్యాంకుల్లో, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ లాంటి ఆన్‌లైన్ రిటైలింగ్ సంస్థల్లో, ఫైనాన్స్ సంబంధిత ఐటీ కంపెనీల్లో, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో, ఇన్సూరెన్స్ కంపెనీల్లో వివిధ ఉద్యోగాలకు బీకాం చదివినవారికి అవకాశాలుంటాయి. కామర్స్‌లో పీజీ చేసి, జూనియర్/ డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకులుగా, పీహెచ్‌డీ చేసి యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా స్థిర పడవచ్చు.

- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

ఆర్‌బీఐలో అవకాశం!

ముంబయి ప్రధాన కేంద్రంగా ఉన్న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) 35 జూనియర్ ఇంజినీర్ (సివిల్/ ఎలక్ట్రికల్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. ఆన్‌లైన్ పరీక్ష, లాంగ్వేజ్ ప్రొఫిషియన్సీ టెస్ట్ (ఎల్‌పీటీ) ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

జూనియర్ ఇంజినీర్ పోస్టులకు దరఖాస్తు చేయాలంటే... మూడేళ్ల డిప్లొమా (సివిల్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రికల్ లేదా ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజినీరింగ్) 65 శాతం మార్కులతో పాసవ్వాలి. ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు 55 శాతం మార్కులు సాధించాలి. లేదా ఇంజినీరింగ్ డిగ్రీ 55 శాతం మార్కులతో పాసవ్వాలి. ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు 45 శాతం మార్కులు సంపాదించాలి. జూనియర్ ఇంజినీర్ (సివిల్/ఎలక్ట్రికల్) డిప్లొమా అభ్యర్థులకు రెండేళ్లు, డిగ్రీ అభ్యర్థులకు ఏడాది అనుభవం ఉండాలి. లేదా పీఎస్‌యూలో ఏడాది గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌షిప్ ట్రెయినింగ్ పూర్తిచేయాలి.

వయసు 01.06.2023 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలి. గరిష్ఠ వయసులో ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు 5 ఏళ్లు, ఓబీసీలకు 3 ఏళ్లు, దివ్యాంగులకు కేటగిరీని బట్టి 10-15 ఏళ్ల సడలింపు ఉంటుంది. దరఖాస్తు రుసుము జనరల్/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.450. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్‌లకు రూ.50.

పరీక్ష ఎలా ఉంటుంది?

ఆన్‌లైన్ పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో.. 300 మార్కులకు ఇంగ్లిష్, హిందీ భాషల్లో ఉంటుంది. వ్యవధి 150 నిమిషాలు. ప్రశ్నపత్రంలో నాలుగు భాగాలుంటాయి. 1) ఇంగ్లిష్ లాంగ్వేజ్ 50 ప్రశ్నలు - 50 మార్కులు - 40 నిమిషాలు. 2) ఇంజినీరింగ్ డిసిప్లిన్ పేపర్-1 40 ప్రశ్నలు - 100 మార్కులు - 40 నిమిషాలు, 3) ఇంజినీరింగ్ డిసిప్లిన్ పేపర్-2 - 40 ప్రశ్నలు - 100 మార్కులు - 40 నిమిషాలు, 4) జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్ 50 ప్రశ్నలు - 50 మార్కులు - 30 నిమిషాలు. మొత్తం 180 ప్రశ్నలకు 300 మార్కులు. అభ్యర్థులు ప్రతి భాగంలోనూ అర్హత సాధించాలి. ప్రతి తప్పు సమాధానానికి 1/4 మార్కు తగ్గిస్తారు. ఆన్‌లైన్ పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా.. ఖాళీల సంఖ్యకు ఐదు రెట్లమందిని ఎంపిక చేసి షార్ట్‌లిస్ట్‌ను తయారుచేస్తారు. వీరి వివరాలను ఆర్‌బీఐ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతారు. వీరికి లాంగ్వేజ్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ (ఎల్‌పీటీ) నిర్వహిస్తారు. అభ్యర్థులు ఎల్‌పీటీకి తప్పనిసరిగా హాజరుకావాలి. ఆన్‌లైన్ పరీక్ష, ఎల్‌పీటీ, మెడికల్ ఫిట్‌నెస్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆధారంగా అభ్యర్థుల తుది ఎంపిక ఉంటుంది.

జేఈ (సివిల్) పేపర్-1లో బిల్డింగ్ మెటీరియల్స్, ఎస్టిమేటింగ్, కాస్టింగ్ అండ్ వాల్యుయేషన్, సర్వేయింగ్, సాయిల్ మెకానిక్స్, హైడ్రాలిక్స్, ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజినీరింగ్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ మొదలైనవి. పేపర్-2లో థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్, కాంక్రీట్ టెక్నాలజీ, ఆర్‌సీసీ డిజైన్ అండ్ స్టీల్ డిజైన్.. మొదలైన అంశాల నుంచి ప్రశ్నలు అడుగుతారు.

జేఈ (ఎలక్ట్రికల్) పేపర్-1లో బేసిక్స్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, లైటింగ్ డిజైన్ ఆఫ్ ఆఫీస్ ఏరియాస్, ట్రాన్స్‌ఫార్మర్స్, వర్కింగ్ ప్రిన్సిపల్స్, ప్రొటెక్షన్ టైప్స్, ప్రివెంటివ్ మెయింటెనెన్స్, పంపింగ్ సిస్టమ్స్, వేరియస్ టైప్ ఆఫ్ మోటార్స్, వేరియస్ స్టార్టింగ్ మెథడ్స్ ఆఫ్ వేరియస్ టైప్స్ ఆఫ్ మోటార్స్, సబ్‌స్టేషన్ డిజైన్ అండ్ లేఅవుట్ ఇన్‌క్లూడింగ్ డీజీ సెట్ ఇన్‌స్టలేషన్స్, టైప్ ఆఫ్ ఎర్తింగ్, టెస్టింగ్, లైటనింగ్ అరెస్టర్ మొదలైనవి.

పేపర్-2లో బేసిక్ నాలెడ్జ్ ఆఫ్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజరేషన్, ఇన్వర్టర్స్, రెక్టిఫైయర్స్, యూపీఎస్ సిస్టమ్స్, ఎనర్జీ కన్సర్వేషన్ టెక్నిక్స్ ఎల్‌టీ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్, కేబ్లింగ్/ ఇంటర్నల్ వైరింగ్ సిస్టమ్, ప్యానల్ డిజైన్ అండ్ ఫాల్ట్ ఫైండింగ్, ప్రివెంటివ్ మెయింటెనెన్స్, టెస్టింగ్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్టలేషన్, బేసిక్స్ ఆఫ్ ఎలివేటర్స్, డిజైన్, ఎలక్ట్రికల్ సేఫ్టీస్, ప్రొటెక్షన్స్, కంట్రోలర్స్, బేసిక్స్ ఆఫ్ సీసీటీవీ సిస్టమ్, ఫైర్ అండ్ స్మోక్ అలారం సిస్టమ్, యూపీఎస్, ఇండియన్ ఎలక్ట్రిసిటీ రూల్స్, స్విచ్